# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం | 17 ఏప్రిల్, 2025 | పేజీలు : 08


## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన



వివరాలు మెయిన్‌లో...

# ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లిప్రతినిధి:** ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరుకు విచారణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరగాలని జిల్లా రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం ఐడిఓసి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల విచారణ ప్రక్రియపై గృహ నిర్మాణ శాఖ, డిఆర్డీఓ, మున్సిపల్ కమిషనర్, ఎంపిడిఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇవ్వనున్న ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారుల విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇండ్లు కేటాయింపులో ఎలాంటి పొరపాట్లుకు తావులేకుండా నిరుపేదల లబ్ధిదారులను ఎంపిక చేయాలని సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గంలోని 145 గ్రామ పంచాయతీల పరిధిలో 33089 దరఖాస్తులు, మంథని నియోజకవర్గ పరిధిలోని 84 గ్రామ పంచాయతీల పరిధిలో 18634 మొత్తం 51723 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ కమిటీలకు లబ్ధిదారుల ఎంపికలో పాటించాల్సిన మార్గదర్శకలపై ప్రభుత్వ ఉత్తర్వులు పాటించాలని సూచించారు. ఈ నెల 21వ తేదీ వరకు ప్రాథమిక విచారణ పూర్తి చేయాలని, అట్టి జాభితాను తిరిగి గెజిటెడ్ అధికారి ద్వారా సూపర్ చెక్ నిర్వహిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ నరేష్, గృహనిర్మాణ శాఖ పిడి లోకిలాల్, భూపాలపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, అన్ని మండలాల ఎంపిడివోలు తదితరులు పాల్గొన్నారు.




# అల్యూమినియం ఎలక్ట్రిక్ వైర్ దొంగల అరెస్ట్

### దొంగతనానికి గురైన, 2.2 లక్షల విలువ గల 778 కిలోల అల్యూమినియం స్వాధీనం

### ఎస్‌పి పరితోష్ ఫంకజ్



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** జిల్లాలో గత కొన్నిరోజులుగా కొత్తగా నిర్మించబడుతున్న వెంచర్లో అల్యూమినియం ఎలక్ట్రికల్ వైర్ దొంగతనానికి పాల్పడుతున్న మూటపై సంగారెడ్డి పోలీసులు ఉక్కు పాదం మోపారు. సదాశివపేట సీసీయస్ పోలీసులు సంయక్త ఆపరేషన్లో 11 కేసులు గుర్తింపు దొంగతనానికి గురైన సుమారు 2.2 లక్షల విలువ గల 778 కిలోల అల్యూమినియం ఎలక్ట్రికల్ వైర్ స్వాదీనం చేసుకున్నట్లు, నేరానికి ఉపయోగించిన ట్రాలీ ఆటో సీజ్ పోలీసుల అదుపులో 9 మంది నేరస్తులను ,9 సెల్ పోన్లు స్వాదీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ తేది 01.04.2025 కె సంతోష్ కుమార్,వృత్తి డాక్టర్ నివాసము కూకట్‌పల్లి, హైదరాబాద్ పిర్యాదు మేరకు అంకెనపల్లి గ్రామంలో ఉన్న వెంచర్‌లో గల ఎలక్ట్రికల్ పోల్స్ కలిగిఉన్న సుమారు 6000 మీటర్ ఎలక్ట్రికల్‌వైర్లను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగతనం చేసినారని పిర్యాదు చేయగా సదాశివపేట పోలీసు స్టేషన్ నందు క్రైమ్ నంబర్ 171/20205 సెక్షన్ 303(2) బిఎన్ఎస్ నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఇదే విధంగా సదాశివపేట మండలంలోని నందికంది ,ఆత్మకూర్ గ్రామ శివారులో గల వెంచర్ల నుండి అల్యూమినియం ఎలక్ట్రికల్ వైర్ దొంగతనం చేయబడిందని పిర్యాదులు రాగా సదాశివపేట పోలీసు స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 192/20205 సెక్షన్ 303(2)బిఎన్ఎస్ నందు కేసు నమోదు చేయబడిందని తెలిపారు.

**నిందితులు .....**

ముఖేష్ ఫరిదా తండ్రి బబుతి పరిధా. (27) రవిరంజన్ కుమార్ తండ్రి గణేష్ రామ్ (21), సాగర్ పవార్ తండ్రి చందర్ పవార్ (25) దినేష్ కుమార్ సహాని తండ్రి రాజానో సహాని (20) అమిత పాండే తండ్రి ఈక్రమ్ పాండే (30) వినయ్ కుమార్, తండ్రి జియంద్రం (18) శైలష్ తండ్రి వినోద ప్రసాద్, (25) రవి శంకర్ సింగ్ తండ్రి ఐదేందేశ్వర్ సింగ్ (47) నేరస్థులందరు బిహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలకు చెందినవారని వెల్లడించారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అన్నదాతలకు తగిన మద్దతు ధరను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటున్నదానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ సహకారంతో వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎల్లప్పుడు సిద్దంగా ఉన్నామని ఈ కేంద్రం రైతుల సమగ్రాభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి, మార్కెట్ కమిటి చైర్ పర్సన్ మంజుల భాస్కర్, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, ఎండీ సత్యనారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, ఏఎంసీ డైరక్టర్లు సొసైటీ డైరక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

**ప్రజాపక్షం/బీమదేవరపలి:** ఎల్కతుర్తి నుంచి మెదక్ వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులలో భాగంగా ముల్కనూర్ బస్టాండ్ వద్ద చేపట్టిన రహదారి నిర్మాణ పనులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం పరిశీలించారు. రహదారి పక్కనే ఉన్న తెలంగాణ అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహాన్ని పరిశీలించారు. రహదారి పక్కనే కొద్ది అడుగుల దూరంలోనే ఉన్న బస్టాండ్ కార్నర్ స్థలానికి అంబేద్కర్ విగ్రహాన్ని మార్చాలన్నారు. ఈ సందర్భంగా స్థానికులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జాతీయ రహదారుల శాఖ డిఈ మనోహర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**గ్రంథాలయానికి వసతులు**

ముల్కనూర్ లోని ప్రజా గ్రంథాలయంలో వసతుల కల్పనకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలోని రీడింగ్ రూమ్, కంప్యూటర్ రూమ్, పై అంతస్తును కలెక్టర్ పరిశీలించారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయానికి సోలార్ పవర్ సౌకర్యంతో పాటు అదనంగా కంప్యూటర్లను కల్పిస్తామన్నారు. వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధం అయ్యేవిధంగా గ్రంథాలయంలో ఏర్పాట్లు ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు స్థానికులు పాల్గొన్నారు.



# మహిళల హక్కుల పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి...

*✻ ఐద్వా జిల్లా కార్యదర్శి అత్తిని శారద*




**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** జ్యోతిరావ్ పూలే,అంబేద్కర్‌ల యాదిలో జరిగే మహిళా హక్కుల పరిరక్షణ కోసం జరుగుతున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర సంఘం ఐద్వా సిద్దిపేట జిల్లా కార్యదర్శి అత్తిని శారద పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేట పట్టణంలోని ఐద్వా జిల్లా కార్యాలయంలో అఖిల భారత ప్రజాతంత్ర సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎప్రిల్ 14వ తేదీ నుండి ఎప్రిల్ 20వ తేదీ వరకు మహిళా హక్కుల కోసం ఐద్వా ఆధ్వర్యంలో యాత్ర కోనసాగుతుందని,ఈ యాత్ర సిదిపేట జిల్లాకు ఎప్రిల్ 18న రావడం జరుగుతందని,ఎప్రిల్ 19న సిద్దిపేట పట్టణ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద పూలే,అంబేద్కర్ మహనీయులకు నివాళులు అర్పించి సమావేశంను నిర్వహిస్తామని తెలిపారు. రాజ్యాంగంలో స్త్రీలకు సమాన హక్కులు కల్పించినప్పటికీ స్త్రీ,పురుషుల మధ్య అసమానత్వం కొనసాగుతుందని,విద్య,వైద్యం,ఉపాధి కల్పనలో ఇంకా వెనుకబడే ఉన్నారని ఆవేధన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికాంలోకి వచ్చిన తర్వాత మహిళలపై దాడులు,హత్యలు,అత్యాచారాలు పెరిగిపోయాయని ఆందోళన చెందారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు విగ్నేశ్వరి,నర్సవ్వ ,లావణ్య,కవిత,ధరణి తదితరులు పాల్గోన్నారు.

## పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఎంపిడిఒకు వినతి పత్రం పమర్పణ

**ప్రజాపక్షం / వేలేరు :** గతమూడునెలలుగా ఫీల్డ్ అసిస్టెంట్ల వేతనాలు రావడంలేదని వేలేరు మండలఅభివృద్ధి అధికారి(ఎంపిడిఒ) లక్ష్మి ప్రసన్నకు బుధవారం వేలేరు ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షుడు ఆకుల మల్లన్న ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.ఈసంధర్భంగా మల్లన్న మాట్లాడుతూ గతఇరువై సంవత్సరాలుగా గ్రామపంచాయితీ పరిధిలో పంచాయితీ కార్యదర్శికి అసిస్టెంట్‌గా నియామకమై గ్రామంలోని ఉపాధిహామీ కూలీలకు నిత్యం అందుబాటులో ఉంటూ కేవలం ఉపాధిహామీపనులనేకాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్నిరకాల సంక్షేమ కార్యక్రమాల అమలులో మావంతుగా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నాము కనుక మాకుఉద్యోగ భద్రత కల్పించడమేకాకుండా ఎఫ్‌టిఇలు గా కన్వర్టు చేసి పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొయ్యడ స్వామి,ప్రధానకార్యదర్శి రాజు,కోశాధికారి రజినీకాంత్,సంయుక్తకార్యదర్శి సుప్రజ,కోశాధికారి పరమేశ్వర్,సంపత్,సూత్రపు సతీష్,సాంబ రాజు,నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండె చికిత్సకు 2.50 లక్షల ఎల్‌ఓసి అందచేసిన మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** సిద్దిపేట రూరల్ మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన దేశెట్టి కలవ్వ నిమ్స్ ఆసుపత్రిలో గుండె చికిత్స కోసం మాజీ మంత్రి హరీష్‌రావును సంప్రదించగా సత్వరమే స్పందించిన హరీష్‌రావు సిఎం రిలీఫ్ ఫండ్ కింద 2.50 లక్షల రూపాయలు ఎల్‌ఓసి మంజూరు చేయించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ నిరుపేదలకు మెరుగైన చికిత్స కోసం కార్పోరేట్ వైద్యం అందించేందుకు ఎల్‌ఓసిని మంజూరు చేసినట్లు తెలిపారు. పేదలకు వైద్యం కోసం ఎల్‌ఓసి మంజూరు చేసిన మాజీ మంత్రి హరీష్‌రావుకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రాథమిక పాఠశాలకు నీటి శుద్ధీకరణ, శీతలీకరణి వితరణ




**ప్రజాపక్షం, కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు మేకిన్ కంపెనీ, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారు పాఠశాలకు ఆర్‌ఓ ప్లాంట్, నీటి శీతలీకరణి, కంప్యూటర్, పిల్లలకు స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, స్టేషనరీ, స్నాక్స్ అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు అన్నమ్మ మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తు కోసం మేకిన్, హిందుస్థాన్ కంపెనీ వారు చేసిన సహకారం మరువలేనిదని అన్నారు. వారి సహకారంతో విద్యార్థులు మెరుగైన విద్యను అందించేందుకు ఎంతో దోహదపడుతుందని ఆమె తెలిపారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం మేదూరి శ్రీనివాస్, ప్లాంట్ మేనేజర్ సురేష్ చందర్, అడ్మిస్ట్రేషన్ ఆఫీసర్ పవన్, ఆపరేషన్ ఆఫీసర్ వంశీ, సేఫ్టీ ఆఫీసర్ మోహన్, ఉపాధ్యాయులు వీరబ్రహ్మేంద్ర చారి, లక్ష్మారెడ్డి, అనిల్ కుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి పదవికి అన్ని అర్హతలు ఉన్న వ్యక్తి దొంతి



**ప్రజాపక్షం/నెక్కొండనర్సం:** పేట శాసనసభ్యుడు దొంతి మాధవి రెడ్డికి మంత్రి పదవికి అన్ని అర్హతలు ఉన్నాయంటూ వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో పార్టీ వర్గాల్లో సామాన్య ప్రజల్లో విపరీతమైన చర్చ జరుగుతున్నది. గతంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడిగా టిక్కెట్ ఇవ్వకుండా పార్టీ అధిష్టానం మోసం చేసిన, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారని, అప్పుడు రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఉండడంతో దొంతి మాధవరెడ్డిని రాజకీయంగా ఇబ్బంది పెట్టి ఎలాగైనా టిఆర్ఎస్ పార్టీలోకి కలపాలని ఆ పార్టీ రాష్ట్ర స్థాయి నేతలు తీవ్రమైన ప్రయత్నాలు చేశారని, ఒక దిశలో మంత్రి పదవి ఇస్తూ, వందల కోట్ల రూపాయల కాంట్రాక్ట్ పనులు సైతం ఇస్తామని ఆశపెట్టారని అయితే దొంతి నైజం వ్యక్తిత్వం గల వ్యక్తిగా మంత్రి పదవిని వందల కోట్ల రూపాయల కాంట్రాక్టర్ పనులను తృణ ప్రాయంగా తోసిపుచ్చారే తప్ప అలాంటి ప్రలోభాలకు లొంగిపోకుండా నమ్ముకున్న కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలకు అన్యాయం చేయలేదని, అలాంటి వ్యక్తి మంత్రి పదవి అడిగే హక్కు, దమ్ము, అర్హత, అన్ని ఉన్నాయంటూ అతని అభిమానులు ముక్త కంఠంగా బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. తన స్వార్థం కోసం స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన మాధవరెడ్డి ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం లో కలిస్తే, గత ప్రభుత్వంలో మంత్రి పదవితో పాటు తన అనుచరులకు వందన కోట్ల రూపాయల కాంట్రాక్టర్లు ఇప్పించుకునే వారిని కొన్ని వర్గాల చర్చ జరుగుతున్నది. విదేయత అన్ని అను భవాలున్నా వ్యక్తి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డికి ఆనాటి ప్రభుత్వం మంత్రి పదవి ఇవ్వకుండా చాలా తప్పిదం చేసిందని, సోషల్ మీడియాలో టిఆర్ఎస్ శ్రేణులు తీవ్రమైన ప్రచారం చేస్తూ ప్రస్తుత ప్రభుత్వంలో అన్ని అర్హతలు ఉన్న, విధేయత గల వ్యక్తి, దొంతి మాధవరెడ్డికి ఈ ప్రభుత్వం మంత్రి ఇవ్వని యెడల చరిత్రలో మర్చిపోలేని తప్పిదం చేసినట్టు అవుతుందని టిఆర్ఎస్ సీనియర్ నేతలు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు.

## భూ భారతి చట్టంపై నేడు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/ కొండాపూర్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నేడు మద్యాహ్నం 2.30 లకు మాల్కాపూర్ గోకుల్ ఫంక్షన్ హాల్‌లో భూ భారతి చట్టం 2025 పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కొండాపూర్ కాంగ్రెస్ మండల పార్టీ అద్యక్షులు ఆత్మ కమిటీ చైర్మన్ వైప్రభు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్య క్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆద్వర్యంలో కొండాపూర్ మం డల తహసీల్దార్ బి. అశోక్ పర్యవేక్షణలో నిర్వహించబ డుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధికార ప్రతినిధులు గా జిల్లా కలెక్టర్ అడిషనల్ కలెక్టర్, ఆర్‌డిఓ ముఖ్య అతిథిలుగా హాజరవుతారని తెలిపారు. గడచిన పది సంవత్సరాల నుండి పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలు ఈ చట్టంతో పటా పంచలవుతాయని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ భూ భారతి చట్టంలోని విషయాలను తెలుసుకోవాలని కోరారు.

## రాజపల్లె గ్రామ మత్స్యకార సొసైటీ సభ్యత్వాలు త్వరగా పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** రాజపల్లె గ్రామ మత్స్యకార సొసైటీ సభ్యత్వాలు త్వరగా పూర్తి చేయాలి మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మెపా (ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్ అధ్యక్షతన డివిజన్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ డివిజన్‌లో పలు గ్రామాల్లో ముదిరాజ్ మత్స్యకారు సభ్యులైన పురుషులు, మహిళల సభ్యత్వాలు చాలా గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్నాయని, జిల్లా అధికారులు వాటిని త్వరగా పరిష్కరించి ముదిరాజులకు న్యాయం చేయాలన్నారు. ముఖ్యంగా యువత వీటిపై దృష్టి కేంద్రీకరించాలని, సభ్యత్వాలలో ఏమైనా సమస్యలు తలెత్తుతే వాటిని నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఇలాంటి సమస్యల కోసం మెపా ఎల్లవేళలా ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొన్నం రాజు ముదిరాజ్, నర్సంపేట డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి,జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్, డివిజన్ గౌరవాధ్యక్షులు పిట్టల కుమార్, డివిజన్ నాయకులు కొప్పు అశోక్ ముదిరాజ్, కొక్కు నరసింహస్వామి , రాజపల్లె గ్రామ సొసైటీ అధ్యక్షులు సారుకొల్ల పెద్దమనిషి పొన్నం రమేష్ ముదిరాజ్, గ్రామ ముదిరాజ్ కుల పెద్దలు పొన్నం సదానందం, నూనె కొమురయ్య, నర్ర నాగరాజు, ముత్యం భూమయ్య, గూళ్ల సదానందం, రాంబాబు, నర్ర వీరస్వామి, రేగుల శ్రీనివాస్, బూస మల్లయ్య, చొప్పరి లక్ష్మి నరసింహ, ముత్యం మొగిలి ముదిరాజ్ తదితరులుపాల్గొన్నారు

## రామనామంతో మార్మోగిన యాపల్ వీధులు

**ప్రజాపక్షం/ మందమర్రి :**మందమర్రి యాపల్ ప్రాంతం సీతారాముల రథోత్సవ సందర్భంగా రామనామంతో మార్మోగింది. కోదండ రామాలయం నుండి ప్రారంభమైన సీతా రామచంద్ర స్వాముల శోభాయాత్ర అబ్రహం నగర్, జిఎం ఆఫీస్ మీదుగా కన్నుల పండుగగా సాగింది. ఆలయ విగ్రహాలు మేళతాలాలతో, మంగళ వాయిద్యాలతో ఊరేగింపు భక్తిరసాన్ని వెల్లివిరిసింది. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. యువకులు రామనామ సంకీర్తనలతో రోడ్డును నర్తించగా, చిన్నపిల్లలూ, వృద్ధులూ విశేషంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు రవి పాండే మాట్లాడుతూ సీతారాముల కల్యాణ మహోత్సవంలో భాగంగా భక్తుల రామనామ స్మరణతో శోభాయాత్ర నిర్వహించడం జరిగిందని, ఇది కేవలం ఊరేగింపు కాదు, భక్తుల విశ్వాసానికి ప్రతీక అని,ఆలయ అర్చకుడు రవి పాండే తెలిపారు.

# ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ ప్రతీకార చర్యలు

### సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ శ్రేణుల ధర్నా



**ప్రజాపక్షం/గజ్వేల్ :** ఈడి ముసుగులో ప్రధాని నరేంద్ర మోడీ ప్రతిపక్ష పార్టీలపై ప్రతీకార చర్యలు చేపడుతున్నట్లు గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ వైస్ చైర్మన్ అంక్షారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. కాంగ్రెస్ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై ఈడి అక్రమంగా చార్జిషీట్ దాఖలు చేయడానికి నిరసిస్తూ గజ్వేల్ సమీకృత భవన సముదాయం వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. అధికారం కోసం ప్రధాని నరేంద్ర మోడీ దుర్మార్గ చర్యలకు ఒడిగడుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను తన చెప్పు చేతల్లో ఉంచుకుంటూ నిర్వీర్యం చేస్తున్న ఆయనకు దేశ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న ప్రధాని మోడీ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో నిలదీస్తున్న ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై కక్ష తీర్చుకుంటున్నట్లు ఎద్దేవా చేశారు. అయితే 2012 లో అప్పటి బిజెపి ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి ఫిర్యాదు చేయగా, 13 ఏండ్ల అనంతరం ఈ అంశాన్ని తెరపైకి తేవడంలో అంతర్యాన్ని అర్థం చేసుకోవచ్చని అన్నారు. అలాగే ఈనెల 25వ తేదీన నేషనల్ హెరాల్డ్ పత్రిక అంశంపై నిర్ణయం తీసుకుంటామని ప్రత్యేక కోర్టు ప్రకటించిన నాలుగు రోజుల్లోనే చార్జి షీట్ దాఖలు చేసి వేధింపులకు గురి చేయడం సహించరానిదని నిలదీశారు.చట్టబద్ధ పాలన ముసుగులో ప్రధాని మోడీ తన అధికారాలను దుర్వినియోగం చేస్తుండగా, కులాలు, మతాలు, ప్రాంతాల పేరిట దేశంలో చిచ్చుపెడుతున్నట్లు విమర్శించారు. అయితే సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై అక్రమంగా బనాయిస్తున్న కేసులపై కాంగ్రెస్ పార్టీ న్యాయ పోరాటం చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, జిల్లా మైనార్టీ సెల్ కాంగ్రెస్ బాధ్యులు సమీర్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజక వర్గ బాధ్యులు అజహర్, నేతలు సురేందర్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, శివారెడ్డి, గుంటుకు శ్రీనివాస్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, యాదగిరి, నేత నాగరాజు, అంజద్, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, చెప్యాల శేఖర్, సొంక్క సురేష్, దప్పు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ మండల పరిధిలోని గిరిపల్లిలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను బుధవారం అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంజూరైన ఇళ్ళ సంఖ్య, పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులతో ఆమె మాట్లాడారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ త్వరగా ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని, ఇంటిని 400 600 స్క్వేర్ ఫీట్లలో నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అయితే ఇసుక విషయమై లబ్ధిదారులు అడగగా, ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి అవసరమయ్యే ఇసుకను అందించాలని ఆర్డీవో చంద్రకళకు సూచించారు. ఈ కార్యక్రమములో హౌసింగ్ పీడీ దామోదర్ రావు, గజ్వేల్ ఆర్డీఓ చంద్రకళ, ఎంపీడీవో ప్రవీణ్, మండల పంచాయతీ అధికారి దయాకర్, వివిధ శాఖల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శులు అజరుద్దీన్, మీస్కిన్, అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# మెడిసిటీ ఆధ్వర్యంలో... మెగా వైద్య శిబిరం

### రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నేత అంక్షారెడ్డిచే ప్రారంభం



**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ పట్టణంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెడిసిటీ ఆసుపత్రి వైద్యులు మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ తోపాటు ప్రజ్ఞాపూర్, సంగాపూర్, సంగుపల్లి, క్యాసారం, ముట్రాజ్ పల్లి తదితర ప్రాంతాలకు చెందిన వేయి మందికి పైగా రోగులు వైద్య సేవలు పొందారు. కాగా మొదటగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆంక్షారెడ్డి వైద్య శిబిరాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుండగా, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు రూ 10 లక్షల వరకు వైద్యం అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ సాహితి, డాక్టర్ అనిమిషా, డాక్టర్ అమూల్య, డాక్టర్ రిషిత, డాక్టర్ హర్ష, డాక్టర్ సంతోష్, డాక్టర్ దీక్షిత, డాక్టర్ అఖిలేష్, డాక్టర్ డేనియల్, డాక్టర్ నవ్య, డాక్టర్ డింపుల్ తదితరులు గుండె, చెవి, ముక్కు, గొంతు, కీళ్ల నొప్పులు, చర్మ, దంత, నరాలు, సాధారణ, తదితర వ్యాధులకు సేవలందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి, మైనార్టీ సెల్ కాంగ్రెస్ జిల్లా నేతలు సమీర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, కార్యదర్శి రాములు గౌడ్, నేతలు రమేష్ గౌడ్, సుఖేందర్ రెడ్డి, నంగునూరి సత్యనారాయణ, గుంటుకు శ్రీనివాస్, కర్ణాకర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, యాదగిరి, డాక్టర్ వహీద్, అజ్గర్, అంజాద్, బాబురావు, అజహర్, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, సురేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఉచితంగా వైద్య సేవలు అందించిన మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పొడ్చన్పల్లి లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం అదే గ్రామంలో ఫిషరీస్ భవనాన్ని ఆయన చేతుల మీదుగా ప్రారంభించారు. కొత్తపల్లి సొసైటీ చైర్మన్ రమేష్ గుప్తా సతీమణి ఇటీవల ప్రమాదవశత్తు బిల్డింగ్ పై నుండి మరణించింది. ఆమె దశదినకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు పాల్గొని ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చీరలు పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు గోవింద్ నాయక్, పిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, మండల నాయకులు ఆకుల శ్రీనివాస్, మాజీ జెడ్పీటిసి మల్లప్ప, నిరలక్ష్మప్ప, అబ్లాపురం వెంకటేశం, యాదయ్య, సంతోష్ రెడ్డి, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దుర్గమ్మ దేవతకు బోనాలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** బేతాళ స్వామి ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజు దుర్గమ్మ దేవతకు బుధవారం ఘనంగా బోనాలు నిర్వహించారు. సందర్భంగా వందలాదిమంది భక్తులు బోనాలతో గ్రామ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో, డప్పు వాయిద్యాల నడుమ ఆటపాటలతో, గోవిందా గోవిందా అని స్మరించుకుంటూ దుర్గమ్మ ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ ఉత్సవాలను తిలకించడానికి వందలాది మంది భక్తులు తరలివచ్చారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని బచ్చు రాజు పల్లి, జెడ్చెరువు తండా, గ్రామలలో బుధ వారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. రైతుకు వడ్ల ధర మద్దతు ఏ గ్రేడ్ ధాన్యానికి 2320, బ్రిగేడు ధాన్యానికి 2300 కేటాయించడం జరిగిందని రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏఈఓ రమ్య, ఈ ఐకెపి సీసీ లక్ష్మి, అధ్యక్షురాలు స్వప్న, సిఏ మంజుల, కోశాధికారి సుమలత, ఓబి రాజేశ్వరి, సుధా మల్లేషం, కార్యదర్శి రాము, శ్రీనివాస్ నాయక్, రాజు, యాదగిరి, నరేష్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు ఆదాయం

### లివ్ పామ్ కంపెనీ అసిస్టెంట్ మేనేజర్ జాన్సన్



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** శుక్రవారం ముస్లాపూర్ గ్రామంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి, మొక్క జొన్న, పత్తి పంటల్లో స్వల్పకాలికంగా ఆదా యాన్ని పొందుతున్నప్పటికి దీర్ఘకాలికంగా రైతు ఆదాయం పెరగాలంటే తప్పనిసరిగా ఆయిల్పామ్ సాగుతోనే సాధ్యమని తెలిపారు. ప్రభుత్వం డ్రిప్ కు మరియు మొక్కలకు అధిక మొత్తంలో రాయితీలను అందిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధిక విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగు చేయడం వల్ల నాటిన మూడు సంవత్సరాల తరువాత నుండి 35 సంవత్సరాల వరకు నిరంతరాదాయం ప్రతి నెల కిఆదాయం పొందవచ్చు. పంట సాగుకు ప్రభుత్వ రాయితీలు అనగా పంట సాగుకు కావాల్సిన డ్రిప్ ఎకరాకి ఎస్సి, ఎస్టి వాళ్ళకి 100 సబ్సిడీ, బిసి, ఓసి వాళ్ళకి 90 సబ్సిడీ అందించడం జరుగుతుంది. అలానే పంట సాగుకు ఒక ఆయిల్ పామ్ మొక్క కేవలం 20 రూపాయలకు మాత్రమే సబ్సిడీ లో పొందవచ్చు. ఏ పంటకి లేని విధంగా ఈ పంటలో మనం ఎకరానికి 4200 రూపాయలు ప్రతీ సంవత్సరం ఉద్యాన శాఖ అంతర పంటల సాగుకు అందిస్తుందని తెలిపారు. పంట ఫలసాయం మధ్య దళారీలు లేకుండా ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే కంపెనీ వారిచే నేరుగా కొనుగోలు చేసిన తర్వాత 10 రోజుల్లో పేమెంట్ రైతుల ఖాతాలో నేరుగా జమ చేయబడుతుందని అంతర పంటల ద్వారా ఆదాయం వరి తప్పించి ఏ పంట అయినా అంతర పంటగా వేసుకోవచ్చు తెలిపారు. సదస్సులో వ్యవసాయ విస్తరణ అధికారి అమృత్ మరియు రైతులు పాల్గొన్నారు. ఆయిల్ పామ్ పంట పైన ఆసక్తి గల రైతులు 8074194796 ఈ సంప్రదించాలని తెలిపారు.

# సమాచార హక్కు చట్టం జాయింట్ సెక్రటరీగా బైండ్ల లక్ష్మణ్

**ప్రజాపక్షం/నిజాంపేట్:** తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం రాష్ట్ర సాధన కమిటీ జాయింట్ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సమాచార హక్కు సాధన కమి టీ ప్రభుత్వానికి సంబంధిత అధికారులకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నాపై ఉంచిన ఈ నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నేను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

# కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

### -ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ



**ప్రజాపక్షం/శివ్వంపేట :** జిల్లాలోని అన్ని మండలాల్లో రైతుల వద్దు కొనుగోలు చేసేందుకు కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అదేవిధంగా రైతులకు ఇవ్వాల్సిన రూ. 500 బోనస్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పరశురాములు, చండి శ్రీనివాస్, కాలకంటి సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి మిత్రుల సాయం



ప్రజాపక్షం/శివ్వంపేట : మండలంలోని పెద్దగొట్టిముక్ల గ్రామంలో ఇటీవల గుండ కొమురయ్య రోడ్డు ప్రమాదానికి గురై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మృతుడి స్నేహితులు 19981999 బ్యాచ్ పూర్వ విధ్యార్థులు వారి కుటుంబం దీనావస్థలో ఉండడంతో ఆదుకోవాలని అందరు కలసి రూ. 27వేల నగదును కొమురయ్య కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కామిని అనీల్‌కుమార్, వడ్ల వీరేశంచారీ, దొంతి నారాయణగౌడ్, రేవు యాదగిరి, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

# హోటల్ ప్రారంబోత్సవంలో ఎమ్మెల్యే చింతాప్రభాకర్

ప్రజాపక్షం/ కొండాపూర్ : మండల కేంద్రమైన కొండాపూర్ లో బీఆర్ఎస్ నాయకులుడు ప్రవీన్ నూతనంగా ఏర్పాటు చేసిన ఆహ్వానం హోటల్‌ను సంగారెడ్డి శాసన సభ్యులు చింతాప్రభాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పట్నం మాణిక్యం, కాసాల బుచ్చిరెడ్డి, కొండాపూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు విఠల్, గోవర్ధన్. రెడ్డి, రుక్మొద్దీన్, మాల్లాగౌడ్ లతో కలసి నూతన హోటల్లను ప్రారంభించారు. అనంతరం ప్రారంభానికి విచ్చేసినటు వంటి అతిథులకు హోటల్ యజమాని ప్రవీన్ దంపతులు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామస్థులు బందువులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు అభ్యున్నతే లక్ష్యంగా .. వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి,



**ప్రజాపక్షం/ పటాన్‌చెరు :** రైతుల ఆర్థిక అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు మండలం లకడారం ,తెల్లాపూర్, మున్సిపల్ పరిదిలోని ముత్తంగి గ్రామం పిఎసిఎస్ ల పరిధిలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం నాడు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్న రకం వడ్లకు క్వింటాలకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నియోజకవర్గ పరిధిలోని కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో రుద్రారం పిఏసిఎస్ అద్యక్షులు పాండు ,ముత్తంగి పిఏసిఎస్ అద్యక్షులు బిక్షపతి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, మేరాజ్ ఖాన్, అశోక్, కిట్టు రామకృష్ణ డైరెక్టర్లు అదికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌పై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్న మోదీ సర్కార్



పట్టణ కాం గ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్

ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి : కేంద్రంలో అధికారంలో ఉన్నామని ఆహంకారంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాయకులపై మోదీ సర్కార్ రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతుందని సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆరోపించారు. బుధవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నాయకులపై సోనియా గాంధీ,రాహుల్‌గాంధీలపై ఈడి కోర్టు చార్జిషీట్ దాఖలు నమోదు చేయటాన్ని నిరిసిస్తూ ప్రధాని మోదీ కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో దగ్గం చేశారు. ఈసందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా దేశ సేవకు అంకితమై తమ ప్రాణాలను సైతం బలిదానం చేసిన కుటుంబాన్ని ప్రధాని మోదీ మానసికింగా వేధిస్తూన్నారన్నారు. అధికారం దుర్వినియోగం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని ప్రజలు తగిన బుద్ది చెప్పే రోజులు త్వరలో వస్తాయన్నారుస. వెంటనే అక్రమంగా దాఖలు చేసిన చార్జిషీటును వెనుక్కి తీసుకోవాలన్నారు. ఏలాంటి తప్పు చేయకున్న మోదీ ప్రభుత్వం కావాలని సోనియాగాంధీ,రాహులుగాంధీలను కేసులో అక్రమంగా ఇరికిస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎక్కడ తాము చేసిన ఇక్రమాలు బయటపడుతాయని ముందుగానే ఆలోచించి కాంగ్రెస్ నాయకులపై తప్పుడు చేస్తుందన్నారు. మోదీ ప్రభుత్వం ఎన్ని తప్పుడు కేసులు పెట్టిన సోనియగాంధీ, రాహుల్‌గాంధీలు స్వచ్ఛందంగా బయటకు వస్తారన్నారు. మోదీ చెప్పు చేతుల్లో పనిచేస్తున్న ఏన్ఫోర్స్‌మెంట్ అధికారులు రాబోయేరోజుల్లో తగిన శాస్తి చేస్తామన్నారు. సోనియగాంధీ, రాహుల్‌గాంధీలపై కేసులు ఎత్తివేసేవరకు కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతామన్నారు.

ఈకార్యక్రమంలో ముద్దం లక్ష్మి, గ్యాదరి మధు, దాస అంజయ్య, కౌన్సిలర్ పూర్ణిమా ఎల్లం, రియాజోద్దీన్, మార్క సతీష్, మాజీ ఎంపిటిసి పుల్లూరు సంతోషి, రషద్, గయాసోద్దీన్, వహాబ్, అనిల్,కవిత, మున్నా, అజ్మత్, సికిందర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల స్థాయి పెంపుకు ఎఐ ఆధారిత బోధన దోహదం



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** విద్యలో వెనుకబడిన విద్యార్థుల స్థాయి పెంపుకు ఏయ ఆధారిత ఎఫ్ఎల్ఎన్ బోధన ఎంతగానో దోహదపడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం చిన్నకోడురు మండలం రామంచ ప్రాథమిక పాఠశాలను సందర్శించి కంప్యూటర్ ల్యాబ్‌లో విద్యార్థులు చేస్తున్న ఏఐ టూల్స్, ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులచే తెలుగు, ఇంగ్లీష్, గణితం, విషయాలపై అసెస్‌మెంట్లు ప్రాక్టిస్ చేయించారు. ఈకార్యక్రమంలో విద్యార్థుల్లో ప్రాథమిక స్థాయి నుండి కంప్యూటర్ పరిజ్ఞానం పెరుగుతుందన్నారు.బోధన సైతం సులభతరం అవుతుందన్నార. ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ద తీసుకొని వారానికి రెండు రోజులు ఈకార్యక్రమం నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. అన్ని పాఠశాలల్లో నెట్‌వర్క్ సమస్య లెకుండ వచ్చే విద్యాసంవత్సరం నుండి నెట్ కనేక్షన్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. యూడైస్ క్రాస్ చెక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం పాఠశాల రికార్డులు, మధ్యాహ్న భోజనంతో పాటు ఆవరణలో నాటిన పండ్ల మొక్కలను పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ సత్తు, యాదవరెడ్డి, హెచ్ఎం సత్తవ్వ, అబ్దుల్ షరీఫ్, ఉపాధ్యాయులు భాస్కర్, వైవి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కేసిఆర్ బహిరంగ సభ వాల్ పోస్టర్ వేసిన చింతా ప్రభాకర్

**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదిన జరిగే రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంబందించిన వాల్ పోస్టర్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వేశారు. సంగారెడ్డి నుంచి గులాబి దండు వేలాదిగా కదం తొక్కాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అద్యక్షులు ,ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపు నిచ్చారు. కేసిఆర్ బహిరంగ సభతో దేశ రాజకీయాల్లో చర్చ జరగుతుందన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుదన్నారు. కార్యక్రమంలో డిసిసీ బి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాజీ సిడిసి చైర్మన్‌కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్, పట్టణ కార్యదర్శి నర్సింలు , మండల అద్యక్షులు చక్రపాణి విఠల్ కార్యదర్శి గోవర్ధన్, మల్లేశం మల్లగౌడ్ ,శ్రవణ్‌రెడ్డి, ప్రేమనందం విఠల్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్టు

**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం చండి గ్రామంలో పేకాట రాయుళ్లను పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై మధుకర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చండి గ్రామంలో ఉదయం 2గంటల సమయంలో చండికమాత సమీపంలో ఓ చెట్టుకింద ము గ్గురు వ్యక్తులు పేకాట ఆడుతుండడంతో నమ్మదగిన సమాచారం మేరకు ఎస్సై మధుకర్‌రెడ్డి, తన సిబ్బందితో కలసి పట్టుకున్నారు. వారి నుంచి రూ. 1620 నగదు, ఒక మొబైల్‌ను స్వాదీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. ముగ్గురు నిందుతులు శివన్నగారి శివుడు, వల్తూరి శ్రీశైలం, సంధిగారి నర్సింలు చండి గ్రామానికి చెందిన వారేనని పేర్కొన్నారు.

# నేడు విపంచిలో భూభారతిపై అవగాహన సదస్సు...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టనున్న భూ భారతి చట్టంపై నేడు(గురువారం) ఉదయం 9గంటలకు సిద్దిపేట పట్టణ కేంద్రంలోని విపంచి కళానిలయంలో అవగాహన సదస్సు ఉంటుందని సిద్దిపేట అర్బన్ తహసీల్దార్ సలీం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట అర్బన్ మండల పరిధిలోని ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గోని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# గర్బస్థ శిశువు నుంచి పోషకాహార లోపం రాకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.



**ప్రజాపక్షం/ సంగారెడ్డి ప్రతినిధి:** పోషణ లోపాలను ఆరి కట్టాలని,గర్భస్థ శిశువు నుంచిపోషకాహార లోపం రాకుండా చూడాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. చౌటకూరు మండలం శివంపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రాంగణంలో పోషణ పక్షం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్య అతిథిగా తన కుమార్తే తో హాజరయ్యారు. వివిధ పోషకాహార పదార్థాల తో ఏర్పాటు చేసిన స్టాళను పరిశీలించి ఈ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ గర్బవతులకు బాలింతలకు కిషోర్ బాలలకు పోషణ లోపం ఆరికట్టాలని ఈ సందర్భంగా తెలియజేశారు. గర్బస్థ శిశువు నుండి ఏలాంటి పోషకాహార లోపాలు లేకుండా చూడాలన్నారు. గర్భం దాల్చిన మొదటి రోజు నుండి రెండు సంవత్సరాల వరకు అంటే వెయ్యి రోజులు మంచి పౌష్టికాహారం తీసుకొని పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలకు బయట దొరకే జింక్‌పుడ్ కు దూరంగా ఉంచాలన్నారు. అంగన్వాడి సెంటర్లో వత్తిడి తగ్గేందుకు వ్యాయమాలు, యోగాలు కూడా నేర్పించాలన్నారు. పౌష్టిక ఆహారం గురించి తల్లికి ,కుటుంబ సభ్యులకు పౌష్టికాహార ముఖ్య ఉద్దేశాన్ని అవగాహన కల్పించాలన్నారు. ప్రతి నెలలో రెండవశుక్రవారం ,నాలుగో శుక్రవారం తల్లికి కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ కల్పించాలన్నారు. తల్లి ఆరోగ్యంగా ఉంటే పుట్టబోయే బిడ్డలు సైతం ఆరోగ్యంగా ఉంటారని ఈ సందర్బంగా తెలిపారు. కొంత మంది లో రక్తహీనత కలిగి ఉంటుందని దీనిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. రక్తహీనత రాకుండా ఉండాలంటే మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. మంచి పౌష్టికాహారం తీసుకున్న తల్లిదండ్రుల పిల్లలో తేలివి తేటలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. 9 నెలలు తల్లి ఖచ్చితంగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలన్నారు. ఫౌష్టికాహారం అంటే ఖరీదైన దుకాణాల్లో దొరకే వస్తువులు కావని , మన ఇంటి ఆవరణలో ఉండే ఆకుకూరలు, పండ్లు, కూరగాయాలు, సాంప్రదాయ చిరుదాన్యాలు తీసుకోవాలన్నారు. రక్తహీనత ఉంటే డాక్టర్ సహాయంతో ఐరన్ మాత్రలు తీసుకోవాలన్నారు. ప్రసరించిన గంటలోపు బిడ్డకు ముర్రు పాలు తాగిం,చాలని పుట్టినరోజు నుండి బిడ్డకు ఒక సంవత్సరం వరకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. తీవ్ర పౌష్టికాహర లోపం ఉన్న పిల్లల్ని తక్కువ బరువు , తక్కువ ఎత్తు ఉన్న పిల్లల్ని గుర్తించి ఆఆ సమస్యల్ని పరిష్కరించాలన్నారు. అంగన్వాడీ లలో ప్రీ స్కూల్ కిట్టులు ,ఏర్పాటు చేయడం జరిగిందని దానిని పిల్లలకు పిల్లల తల్లిదండ్రులకు చూపించాలన్నారు. జిల్లాలో తీవ్ర పౌష్టికాహర లోపం ఉన్న వారిని గుర్తించి జిల్లాలో తీవ్ర పౌష్టికాహారం లోపాన్ని జిరో స్థాయికి తీసుకురావాలన్నారు. అనంతరం పిల్లలు ,గర్బిణి స్త్రీలు ,తల్లిదండ్రులు , సిబ్బందితో కలిసి పోషణ లోపం అరికట్టాలని ప్రతిజ్ఞ చేశారు. గర్బిణి స్త్రీలకు సాముహిక శ్రీమంతాలు,చేశారు. ఆరు నెలలు పూర్తియిన పిల్లలకు అన్న ప్రసరణ కార్యక్రమం కూడా జరిపించారు. సిపిడిసి ఎస్ సిబ్బంది చేసిన స్కెట్స్ అలరించాయి. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యు లలత కుమారి , జిల్లా పశుసంవర్ధక శాఖ అదికారిణి ,వసంత కుమారి, డీఈఓ వెంకటేశ్వర్లు, జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మేన్, జగన్మోహన్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి, ఆర్డీఓ పాండు. సిడిపిఓ లు సంబందిత అధికారులు ,మహిళలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంకీర్తన సాంప్రదాయమే సనాతన ధర్మానికి ఊపిరి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** మే 7న హైదరాబాద్‌లో జరుగనున్న హైందవ శక్తి కళా సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని, వేలాది భక్తులు తరలివచ్చి జయప్రదం చేయాలని అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయశంకరస్వామి పిలుపునిచ్చారు. బుధవారం అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయశంకరస్వామి వరంగల్‌లోని భద్రకాళి ఆలయాన్ని సందర్శించారు. తిరుపతి తరహాలో యాదాద్రి లక్ష్మీ నర్సింహస్వామి సన్నిధిలో నిత్యం అఖండ హరినామ సంకీర్తన జగాలని మే 7న ఉదయం 10 గంటలకు హైదరబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద అన్నమయ్య కళాక్షేత్ర పీఠాధిపతి విజయశంకరస్వామి నేతృత్వంలో జరగబోయే హైందవ భక్తి కళా సమ్మేళనానికి వేలాది భక్తులు తరలిరావాలని పిలుపునిస్తూ సంబంధిత ప్రచార గోడ పత్రికలను భద్రకాళి ఆలయ మండపంలో ఆలయ ప్రధాన అర్చకుడు భద్రకాళి శేష, గోవింద రాజుల గుట్ట ఆలయ ప్రధానార్చకుడు వరయోగుల శ్రీనివాసస్వామి సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హిందూస్ ఫర్ ప్లూరాలిటీ అండ్ ఈక్వాలిటీ అధికార ప్రతినిధి మల్లికార్జున వల్లభ, గోవిందరాజుల గుట్ట ఆలయ అర్చకుడు లక్ష్మణ స్వామి, ప్రసాద్, మురళి, మణికంఠ, వరుణ్, జైభారత్ రాష్ట్ర కార్యదర్శి ఖదిజ్ఞాసి రాజు, జైహో రాష్ట్ర నాయకులు ఖదిజ్ఞాసి గగన్, ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జానపద కళా గురువులు, జానపద కళాకారులు పాల్గొన్నారు.



## కానిపర్తి వాసి శ్రీశైలంకు డాక్టరేట్ అవార్డు

**ప్రజాపక్షం/కమలాపూర్:** హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం కానిపర్తి గ్రామానికి చెందిన పర్లపల్లి శ్రీశైలం కాకతీయ యూనివర్సిటీ తెలుగు విభాగంలో నామని సుజనా దేవి రచనలు అధ్యయనం అనే పరిశోధన అంశం మీద ఆచార్య పంతంగి వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో సుదీర్ఘ పరిశోధన చేసి ఈనెల 15న తెలుగు విభాగం అధ్యక్షులు, ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ డీన్ ప్రొఫెసర్ తాళ్ళపల్లి మనోహర్ ఆధ్వర్యంలో అలాగే ఎగ్జామినర్‌గా వ్యవహరించిన తెలంగాణ యూనివర్సిటీ తెలుగు విభాగం ఆచార్యులు లావణ్య సమక్షంలో పర్లపల్లి శ్రీశైలం తన పరిశోధన అంశం వైవాను ప్రదర్శించగా డాక్టర్ పట్టా పొందినట్లు కాకతీయ యూనివర్సిటీ కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ప్రొఫెసర్ రాజేందర్ కట్ల అధికారికంగా ప్రకటించారు. పర్లపల్లి శ్రీశైలం కు డాక్టరేట్ అవార్డు పొందడంతో యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్, ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప రెడ్డి, రిజిస్టర్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం, యూనివర్సిటీ విద్యార్థి నాయకులు, ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయ నాయకులు, కానిపర్తి గ్రామంలోని బంధుమిత్రులు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభకు కార్యకర్తలు ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ పార్టీ రజతోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో పార్టీ జెండా ఎగరవేయాలని ఆయన అన్నారు. అనంతరం రజతోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, నాయకులు శ్రీనివాసరావు, నల్ల నాగిరెడ్డి, ముస్కు రాంబాబు, జరుపుల బాలు నాయక్, యాకయ్య, కళింగరావు, చత్రు నాయక్, ప్రకాశ్, పాపారావు, శ్రీనివాస్, యాకూబ్, గాంధీనాయక్, ఎల్లయ్య, కద్దూకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణ, ఐకమత్యానికి మారుపేరు ఎన్‌సిసి



**ప్రజాపక్షం/నర్సంపేట:** క్రమశిక్షణ, ఐకమత్యానికి మారుపేరు ఎన్‌సిసి అని ఎన్‌సిసి అధికారి హవాల్దార్ నిఖిల్, సంతోష్‌లు అన్నారు. నర్సంపేట పట్టణంలోని విజ్‌డమ్ హైస్కూల్ విద్యార్థులకు 10 (టి) బెటాలియన్, వరంగల్ ఎన్సిసి యూనిట్ వారి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన తమ పాఠశాల విద్యార్థులకు ఏ సర్టిఫికెట్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎనొసిసి లో చేరడం వల్ల వ్యక్తిగత క్రమశిక్షణతో పాటు, నాయకత్వ లక్షణాలు అలవాడతాయని తద్వారా దేశభక్తి పెంపొందించబడుతుందని, ఈ సర్టిఫికెట్ ద్వారా విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు సైతం పొందవచ్చన్నారు. పాఠశాల డైరెక్టర్ జావేద్ గారు మాట్లాడుతూ సర్టిఫికెట్ పొందిన విద్యార్థులు పై చదువుల్లో తమ ప్రతిభను చూపుతూ భవిష్యత్తులో మరింతగానో రాణించాలని, తద్వారా ప్రపంచ దేశాల్లో భారతదేశాన్ని ప్రథమ స్థానంలో నిలుపుటకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎనొసిసి థర్డ్ ఆఫీసర్ ప్రశాంత్ కుమార్, విజ్ డమ్ హై స్కూల్ పాఠశాల చైర్మన్ జహంగీర్, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ ఇన్చార్జి నాజియా ఇక్బాల్, ప్రీ స్కూల్ ప్రిన్సిపాల్ ఫహీమ్ సుల్తానా, పీఈటీలు రియాజుద్దీన్, రాజేష్, ఇన్చార్జ్‌లు హరిక, అరుణ, యాస్మిన్, కుమారస్వామి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం లోని మోడల్ స్కూల్ ను సందర్శించిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి కి మోడల్ స్కూల్ అధ్యాపక బృందం సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ, మోడల్ స్కూల్ అధ్యాపకుల సమస్యల పరిష్కారం కొరకు కృషి చేస్తానని వారికి 010 ద్వారా వేతనం అందేలా అలాగే హెల్త్ కార్డ్స్ వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా నా విజయం కోసం కీలక పాత్ర వహించిన మోడల్ స్కూల్ అధ్యాపక బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ప్రణయ కుమారి, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ యాకయ్య, శ్రీధర్ రెడ్డి, ప్రతాప్ సింగ్, ప్రధాన కార్యదర్శి యాకోబు రెడ్డి, స్టేట్ సెక్రటరీ శేఖర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు. విద్యోదయ గురుకుల పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. యూకేజీ చిన్నారులకు పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీ పాల్ రెడ్డి హాజరైనారు.

## మురళీధర్‌రావును కలిసిన టీయూడబ్ల్యూజే నాయకులు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** 70 ఏళ్ల చరిత్ర కలిగిన ఇండియన్ జర్నలిస్టు యూనియన్ సహకారంతో తెలంగాణ రాష్ట్ర యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు కమిటీ వరంగల్ జిల్లా శాఖ ఎన్నికల్లో నూతనంగా గెలిచిన కార్యవర్గ సభ్యులు, అధ్యక్షుడు శ్రీరాం రాంచందర్ ఆధ్వర్యంలో జనరల్ సెక్రటరీ మట్టా దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఓ సిటీలోని క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు కొండాకు బొకే ఇచ్చి అభినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి మాజీ ఎమ్మెల్సీ కొండా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై మంత్రి కొండా సురేఖ సహకారంతో పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ.. వరంగల్ తూర్పులో జర్నలిస్టుల సమస్యలు అంతా ఇంతా కాదని వారి సమస్యల్లో ముఖ్యంగా సిద్ధంగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్‌లపై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కొండా సానుకూలంగా స్పందించి త్వరలో సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు శ్రీరాం రాంచందర్, ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, వైస్ ప్రెసిడెంట్లు జన్ను స్వామి, కూర్మ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బొమ్మగాని సతీష్‌గౌడ్, చింతనూరి రాజులతోపాటు కార్యవర్గ సభ్యులు ఎండీ బాబర్, ఎండీ అక్రమ్, ఎండీ హుస్సేన్‌పాషా, యూనియన్ సభ్యులు పారిజాతం సంతోష్‌కుమార్, కందుల శ్రీధర్,గణేష్, సిద్దోజు నితీష్, దైనంపెల్లి చైతన్య, బాలాజీ, రమేష్, నర్సయ్య, పొలుదుగుల సురేందర్, మహేష్, రమేశ్‌లకు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు శుభాకాంక్షలు తెలిపారు.

## కందుకూరి జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో శుక్రవారం రావు బహదూర్ కందుకూరి వీరేశలింగం పంతులు జయంతిని పలు వర్గాల ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తి ఆయన అంటూ ఆయన చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయనకు నివాళులర్పించారు.

## టీయూడబ్ల్యూజే కోశాధికారికి సత్కారం

**ప్రజాపక్షం/నర్సంపేట:** టియుడబ్ల్యూజే (ఐజేయు) వరంగల్ జిల్లా కోశాధికారిగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్ట్ కోదాటి గోపాల కృష్ణ ను నర్సంపేట సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో సత్కరించడం జరిగింది. జిల్లా కార్య వర్గ సభ్యునిగా ఎన్నిక అయిన కంచర్ల కుమార్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సిటిజన్ ఫోరం బాధ్యులు డాక్టర్ పెండెం భాస్కర్, సీనియర్ జర్నలిస్ట్, న్యాయవాది కోడెం శ్రీధర్, పాలాయి రాము, మాజీ సర్పంచ్ గుంటి కిషన్ , షేక్ ఇర్ఫాన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ కుటుంబానికి ఆర్థిక చేయూత

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ఆరోగ్య కేంద్రంలో పరిధిలోని కొత్తకొండ సబ్ సెంటర్‌లో పనిచేస్తున్న అందె స్వరూప అనే ఆశా కార్యకర్త ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కాగా బుధవారం చంటయ్యపల్లి గ్రామంలో స్వరూప కుటుంబ సభ్యులను జిల్లా వైద్యాధికారి అప్పయ్య, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రదీప్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు రూ.1,10,000, ఆశా కార్యకర్తలు యూనియన్ రూ. 42,500, సర్వప్రేమ వెల్ఫేర్ సొసైటీ డైరెక్టర్ బాలస్వామి నాయుడు రూ.20,000 ఆమె కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. ఆశా కార్యకర్తగా ఆమె సేవలకు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా.అప్పాద్, డా.మంజుల, అశోక్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, యూనియన్ నాయకులు సిహెచ్ రాజేశ్వరి, కల్పన, యాకూబీ, రమాదేవి, ఎస్.సంధ్య, ఇసంపల్లి శోభ, సునీత, పుతిలి, శ్రీవాణి, సుకన్య, స్థానిక పల్లెదావఖాన వైద్యులు డా.మౌనిక, పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం చేరుపల్లి (కొత్తపేట) గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జనగం రామచంద్రరావు (రాములు బాబు) తల్లి గారైన జనగం అనసూయదేవి ఇటీవలే మృతి చెందగా బుధవారం వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, తాటి కృష్ణ, కాకులమర్రి ప్రదీప్ రావు, మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం చిట్టీమల్ల సమ్మయ్య, చిలకమర్రి రాజేందర్, మలికంటి శంకర్, పూజారి శ్రీనివాస్, కొమరం రాంమూర్తి ఖాజా పాషా, రఘు ముత్తయ్య, కర్రీ శ్రీను, కర్రీ రాం మోహన్, సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మహాసభను విజవంతం చేయండి

**ప్రజాపక్షం/వేలేరు :** ఈనెల 27న వరంగల్ జిల్లాలో జరిగే బిఆర్ఎస్ భారీబహిరంగసభను విజయవంతం చేయాలని జనగామ జిల్లా ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్‌రెడ్డి,స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ మాజీఎంఎల్ డా,టి రాజయ్య బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.బుధవారం వేలేరు మండలంలోని సోడశపల్లి గ్రామంలోని పల్ల రాజేశ్వర్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో చలో వరంగల్ బిఆర్ఎస్ పోస్టర్ ఆవిష్కరించారు ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశానని గొప్పలు చెప్పుకుంటున్న ఎంఎల్ఏ కడియం శ్రీహరి ఏసంవత్సరంలో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశావో చెప్పాలని సవాల్ విసిరారు.నీస్వార్ధంకోసమే పార్టీలు వీడడమే తప్పా నీవు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని హెచ్చరిస్తూ బిఆర్ఎస్ పార్టీతో గెలిచిన నీవు కాంగ్రెస్ పార్టీలో చేరావు తక్షణమే ఎంఎల్ఏ పదవికి రాజీనామ చేసి ఎన్నికలలో గెలువాలని డిమాండ్ చేశారు అనంతరం బిఆర్ఎస్ పార్టీలో దాదాపుగా వందమంది కార్యకర్తలు జైన్‌అయ్యారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇట్టబోయిన భూపతిరాజు,గుండ్రెడ్డి రాజేశ్వర్‌రెడ్డి,కీర్తి వెంకటేశ్వర్లు,మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి,మనోజ్‌రెడ్డి,

## కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** రేషన్ కార్డులకు సంబంధించి కొత్త కార్డులు, కుటుంబ సభ్యుల పేర్లు చేర్పులు కొరకు మీ సేవా కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తుల విచారణ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం అదనపు కలెక్టర్ ఛాంబర్ లో రేషన్ కార్డు లు విచారణ, ఆన్లైన్ నమోదు తదితర అంశాలపై తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా పాలన, గ్రామసభలలో స్వీకరించిన దరఖాస్తులను వెంటనే విచారణ చేసి అర్హత మేరకు మొబైల్ యాప్ లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తున్నారని అలాంటి దుష్ప్రచార ప్రచారం ప్రజలు నమ్మొద్దని ఆయన ప్రజలకు సూచించారు. అసత్య ప్రచారం చేస్తున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో ప్లాస్టిక్ బియ్యం సరఫరా లేదని ఫోర్టిఫైడ్ బియ్యమని, ప్లాస్టిక్ బియ్యం సరఫరా చేస్తున్నారని తప్పుడు ప్రచారం చేసే వ్యక్తులపై పోలీస్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. తప్పుడు ప్రచారాలను ప్రజలు విశ్వసించొద్దని తప్పుడు వార్తల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సమాజంలో అశాంతిని సృష్టించాలని దురుద్దేశంతో కొందరు సామాజిక మాద్యాలలో ప్రచారం చేస్తే సంబంధిత అకౌంట్ హోల్డర్ల పై చట్టరీత్యా చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఈ నెల నుండి సన్న బియ్యం పంపిణీ ప్రారంభం కాగా ఇప్పటివరకు 88.21 శాతం పంపిణీ జరిగినట్లు తెలిపారు. పంపిణీ తేదీ 15 వరకు ఉండగా దానిని 17వ తేదీ వరకు పెంచినట్లు తెలిపారు. జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోలు ప్రారంభం అవుతున్నందున మండల పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిత్యం తనిఖీలు చేస్తూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు సమకూర్చాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, అన్ని మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు యాలం కుటుంబాన్ని పరామర్శించిన పొదేం

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం మల్లూరు గ్రామ పంచాయతీ మొట్లగూడెం గ్రామానికి చెందిన రైతు యాలం నర్సింహరావు అకాల వడగండ్ల వర్షంతో పంట నష్టపోయి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాగా బుధవారం భద్రాచలం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదేం వీరయ్య యాలం కుటుంబ సభ్యులను పరామర్శించి 10 వేల రూపాయిల ఆర్ధిక సహాయం చేసి యాలం నర్సింహారావు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని,ప్రభుత్వం తరుపున అందవలసిన నష్ట పరిహారం తొందరగా అందెటట్లు చూస్తానని గిరిజన రైతు నర్సింహారావు మృతి విషయం తెలియగానే నేను చాలా బాధపడ్డాను కుటుంబ సభ్యులకు నాయొక్క ప్రగాఢ సానుభూతి తెలియజెస్తున్నాను అని పొదేం వీరయ్య తెలిపారు. వీరి వెంట కుడుముల లక్ష్మినారాయణ తాటి కృష్ణ, నర్సింహులు కొమరం రాంమూర్తి, చిట్టీమల్ల సమ్మయ్య ముకుందం, పూజారి శ్రీనివాస్ అమిలి చంద్రం గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

# గోపాల్ పూర్‌లో దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి మండలం గోపాల్పూర్ గ్రామంలో బుధవారం ఏవో రాజు, ఏఈఓ తిరుపతి, ఏపిఎం రవీందర్, సీసీ శ్రీనివాస్, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో రాజు మాట్లాడుతూ మహిళా సంఘం గ్రూప్ అధ్యక్షురాలు కత్తి రాణి, వివోఏ లు గడ్డం స్వరూప, కర్రె సుమలత, తాళ్ల మంజుల, నవీన, వీరి ఆధ్వర్యంలో ఐకెపి సెంటర్ రావడం చాలా సంతోషకరం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతుల వడ్ల కొనుగోలు విషయంలో ఎలాంటి ఆటంకాలు రాకుండా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్నట్లయితే మళ్లీ వచ్చే సంవత్సరం కూడా వీరికే కేంద్రం వస్తుందని చెప్పారు వడ్ల తేమ విషయంలో 17% కంటే ఎక్కువ ఉండకుండా చెత్త మట్టి లేకుండా తగు జాగ్రత్తలతో వడ్లను కొనుగోలు పద్ధతి పాటించాలని అన్నారు.భర్తీ విషయానికి వస్తే 41 కిలో. తూకం వేయాలని వడ్లల్లో తాలు ఏమాత్రం ఉన్న శాతాన్ని బట్టి కిలో రెండు కిలోల ఎక్కువ తూకం వేసి తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తాళ్ల తిరుపతి, కిసాన్ సేల్ మండల అధ్యక్షులు పెండ్యాల తిరుపతి, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీపతి మణికిరణ్, గ్రామ రైతులు, గ్రామంలోని ముఖ్యులు హమాలి సంఘం ప్రెసిడెంట్ పైడి, పాల్గొన్నారు.

## క్రీడా శిబిరాల విజయవంతానికి విస్తృత ప్రచారం



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్ :** హనుమకొండ జిల్లా క్రీడలు యువజన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న వేసవి క్రీడ శిక్షణ శిబిరాల విజయవంత నిర్వాహణకు అధికారులు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వచ్చే మే మాసంలో ఒకటి నుండి 31 వరకు జవహర్లాల్ నెహ్రూ స్టేడియం ప్రధాన వేదికగా దాదాపు 23 క్రీడాంశాల్లో శిక్షణ కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో త్రినగిరిలోని విద్యార్థులు, యువత ఎక్కువ సంఖ్యలో భాగస్వాములు అయ్యేందుకు జిల్లా క్రీడా శాఖ గతానికి భిన్నంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఈ నెల 9 నుండి 25వ తేదీ వరకు 4వ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనేందుకు అర్హులు. అందుకోసం జిల్లా క్రీడలు యువజన అధికారి గుగులోతు అశోక్ కుమార్ నేతృత్వంలో జిల్లా క్రీడా శాఖ కోచ్ లు నగరంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలను బుధవారం సందర్శించారు. జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో చేపట్టబోయే క్రీడా శిక్షణ కార్యక్రమాలకి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత పాఠశాలలు కళాశాలల యాజమాన్యాలకు వివరిస్తూ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొనేందుకు కరపత్రాలతో పాటు రిజిస్ట్రేషన్ ఫారాలను అందించారు. మునుపెన్నడూ లేని రీతిలో జిల్లా క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఉచిత వేసవి క్రీడ శిక్షణ శిబిరాల విజయవంత నిర్వాహణకు అని వర్గాల నుండి విశేషణ స్పందన లభిస్తుందని చెప్పారు.

## ఆయిల్ పామ్ తోటను సందర్శించిన జిల్లా ఉద్యానవన శాఖఅధికారులు



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామశివారులోని మంద సారంగపాణి కి సంబందించిన వ్యవసాయక్షేత్రంలో ఆయిల్ ఫాంతోటను వరంగల్ జిల్లా,హనుమకొండ జిల్లాల ఉద్యావనపట్టుపరిశ్రమశాఖ అధికారి జి సంగీతలక్ష్మి బుధవారం సందర్శించారు.ఈసంధర్భంగా సంగీత మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని నీటివసతి ఉన్న ఎర్రచెక్కనేలలో ఆయిల్‌ఫాంతోటలు సాగుచేసుకోవడం జరుగుతోందని అందులోబాగంగానే వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామానికి చెందిన రైతు మంద సారంగపాణి తన వ్యవసాయక్షేత్రంలో గతనాలుగు సంవత్సరాల క్రితం ఫాంఆయిల్ తోటను ప్రారంబించారు ఇప్పుడు పంట చేతికి అందేసమయం వచ్చేసిందని ఆయిల్ ఫాం మొక్కలు ఎకరానికి యాభైమొక్కలు నాటడం జరుగుతోందని ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకుడ్రిప్ ఇరిగేషన్ కోసం సబ్సిడిని అందించడం జరుగుతోందని ఆయిల్ తోటలో వరి తప్ప ఏదైనా అంతర్గ పంటను సాగునుకూడా చేసుకోవచ్చునని తెలిపారు కార్యక్రమంలో జిల్లా ఉద్యానవనసంకేతిక శాఖఅధికారి రాకేష్, హనుమకొండ డివిజన్ ఉద్యావనశాఖఅధికారి బి సుష్మిత, కవిత,ఫీల్డ్‌ఆఫీసర్ అన్వేష్‌రెడ్డి,కెఎన్‌బయో మేనేజర్ రంజిత్,సుధారెడ్డి,విక్రం,సుధాకర్‌రెడ్డి,మహిపాల్,మహెందర్ రైతులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్



**ప్రజాపక్షం/పరకాల :** భారత రాజ్యాంగ నిర్మాణ కర్త, ప్రపంచ మేధావి, ఆలోచనాపరుడు,తాత్వికవేత్త,భారత దేశ యుగపురుషుడు, నిమ్న జాతి ఉద్ధరణకు కారణజన్ముడైన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆయిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని పలువురు అన్నారు.అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా

హనుమకొండ జిల్లా పరకాల మండలం నాగారం గ్రామంలో అంబేద్కర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ అధ్యక్షులు మాడ శివరాజ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బండారి చంద్ర మొగిలి మద్దెల హరికృష్ణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం గౌరవ అధ్యక్షులు మాడ శివరాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ అంబేద్కర్ ఆశయ సాధనకు రాష్ట్ర, జిల్లా శాఖ నిరంతరం కృషి చేస్తుందని, రాబోయే రోజులలో అంబేద్కర్ సంకల్పించిన చట్టాలు పునరుద్ధరించబడతాయని అందులో భాగంగా మహిళ రిజర్వేషన్ బిల్లు లాంటివి మచ్చుకు ఉదాహరణ అని అన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగమైన భారత రాజ్యాంగంతో పాటు నేపాల్ లాంటి దేశాల రాజ్యాంగాలకు కూడా మార్గదర్శకంగా ఉంటూ... రాబోయే 2047లో స్వాతంత్ర్యం వచ్చి 100 సంవత్సరాలు పూర్తవుతున్న తరుణంలో అన్ని రంగాలలో భారతదేశం అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రపంచవ్యాప్తంగా ముందంజలో అగ్ర భాగాన ఉండాలని ఆకాంక్షించారు.అంబేద్కర్ భారతదేశానికి అతి పెద్ద రాజ్యాంగాన్ని నిర్మించి ప్రజాస్వామ్య పరిరక్షణకు మన దేశ భవిష్యత్తుకు దిక్సూచిగా నిలిపి.,.ప్రపంచ మానవునిగా ఎదిగి అటు సామాజికంగా సాంస్కృతికంగా తాత్వికంగా, రాజకీయంగా భారతీయ సమాజాన్ని పునర్మించడానికి కృషి చేసిన ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏరుకొండ శ్రీనివాస్, పేర్ల కొమురయ్య, బండారి ఎల్లయ్య, భవండ్ల పెళ్లి వెంకటయ్య, మద్దెల బాబు, బండారి రాజమౌళి, పల్లెర్ల విద్యాసాగర్, బండారి శేఖర్, మాడ వెంకటేష్, బోడ సునీల్, భవండ్ల పెళ్లి మురళి, బండారి సుంకరి రమేష్, అంకేశ్వర పు రవీందర్, మద్దెల తిరుపతి అలియాస్ కొండల్, పోతుల క్రాంతి కుమార్, కట్ట గాని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన కాంగ్రెస్ నాయకులు

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీర నారాయణపూర్ గ్రామంలో బుధవారం రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆదేశాల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధితులకు గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేయడం జరిగింది.గ్రామానికి చెందిన దగ్గు రామారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ కి 57,500 రూపాయలు, ముప్పు రేణుక కి 21000 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుల్లూరి శ్రీధర్ రావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు నార్లగిరి మొగిలి,
కిసాన్ సెల్ అధ్యక్షులు పుల్లూరి సంపత్ రావు, మండ భాస్కర్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్, వంగ నితిన్ గౌడ్, ముప్పు కుమార్ స్వామి, నార్లగిరి సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై నేడు అవగాహన సదస్సు

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా అమలు చేయబడిన భూభారతి ఆర్ వోఆర్ చట్టం2025పై అవగాహన సదస్సు గురువారం ఉదయం 8.30కు మండల కేంద్రంలోని ఎర్రగట్టుగుట్ట వద్ద గలబాలాజీ గార్డెన్ లో నిర్వహించడం జరుగుతుందనీ మండల తహశీల్దార్ చల్లా ప్రసాద్ తెలిపారు.ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య, అనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఏ వెంకట్ రెడ్డి, హనుమకొండ జిల్లా ఆర్డిఓ రాథోడ్ రమేష్ హాజరవుతున్నారని, హసన్ పర్తి మండల రైతులు ,ప్రజలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతము చేయాలని కోరారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఆర్‌డిఒ

**ప్రజాపక్షం/వేలేరు:** వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామంలో రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేషపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్ట్ పథకంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డిఓ డిఎస్ వెంకన్న పరిశీలించారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల ప్రక్రియను వేగవంతంగా నిర్మించాలని మొదటి విడుతగా లక్ష రూపాయలు విడుదల కానున్నాయని తెలిపారు కార్యక్రమంలో కోమి,లక్ష్మి ప్రసన్న, భాస్కర్, లక్ష్మ ణ్, అశోక్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## స్కానింగ్ సెంటర్‌లను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

ప్రజాపక్షం/జనగామప్రతినిధి: పట్టణంలోని విజయ స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్‌పై ఇటీవల వచ్చిన ఆరోపణల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధి కారి డా. మల్లిఖార్జున్‌రావు బుధవారం విజయ స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్‌ను తనిఖీ చేసి ఈ నెల 18 వరకు మూడు రోజుల పాటు మూసి వేయ డంతోపాటు రూ.50వేల జరిమానాను విధించారు. అదేవిధంగా రిజిస్ట్రేషన్ లేకుండా నడిపిస్తున్న సీటీ ఐకేర్, ఆప్టికల్స్‌ను మూసివేయించారు. అనంతరం డీఎంహెచ్‌వో మాట్లాడుతూ క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ 2010 ప్రకారం నిబంధులు అతిక్రమించినా, రిజిస్ట్రేషన్ చేసుకోకుండా నడిపించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వారి వెంట డాక్టర్లు రవీందర్‌గౌడ్, కమలహాసన్, ఎం ప్రభాకర్, తదితరులున్నారు.

## బిజెపి ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి: నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్షపూరితంగా ఏఐసీసీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ పేర్లను చార్జ్‌షీట్‌లో చేర్చడాన్ని నిరసిస్తూ టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జన గామ చౌరస్తాలో నిరసన ధర్నా నిర్వహించి బీజేపి ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సంద ర్భంగా పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల దేశవ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ఈడీ పేరుతో దేశంలోని అనేక పార్టీలను భయభ్రాంతులకు గురిచేసి బీజేపి పార్టీ పబ్బం గడుపుకునే పరిస్థితి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, డాక్టర్ రాజమౌళి, ఏఎంసీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, నాయకులు రామ చంద్రం, వేణు,శ్రీను, క్రాంతి, జంపన్న, శ్రీలత, కరుణాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారన్న ప్రచారం అవాస్తవం

ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : చౌక ధరల దుకాణాల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నా రన్న ప్రచారం అవాస్తవమని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్ తెలిపారు. అసత్య ప్రచా రాలు చేస్తే క్రిమినల్ కేసుల నమోదు చేస్తామని ఆయన తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో చౌక దుకాణాల ద్వారా ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచా రంపై ఆయన బుధవారం ఒక ప్రకటన. విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్న సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం ఉన్నాయంటూ సామా జిక మాధ్యమాల్లో వస్తున్న ప్రచారం పూర్తిగా అవా స్తవమని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రజలను ఆందోళనకు గురి చేసి, సమాజంలో అశాంతి సృష్టించాలనే దురుద్దేశంతో కొంతమంది సామా జిక మాధ్యమాల్లో ప్లాస్టిక్ బియ్యం ఇస్తున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, అలాంటి ప్రచా రాలు ప్రజలు నమ్మొద్దని ఆయన సూచించారు. జిల్లాలో పంపిణీ చేసే సన్న బియ్యంలో ప్లాస్టిక్ బియ్యం కలిసాయని, సామాజిక మాధ్యమాలలో అసత్య ప్రచారం చేస్తున్నారని, ప్లాస్టిక్ బియ్యం సర ఫరా లేదని అవి పోషకాలు కలిగిన ఫోర్టిఫైడ్ బియ్యమని,ఆందోళన చెందొద్దని సూచించారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్ట్‌కు ఇళ్లు లభిస్తాయి



ప్రజాపక్షం/వరంగల్ టౌన్ : ప్రజా పాలన ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు లభి స్తాయని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు హామీ ఇచ్చారు. కొత్తగా ఎన్నికైన ఐజేయు అనుబంధ టియూడ బ్ల్యూజే జిల్లా యూనియన్ కమిటీ అధ్యక్షుడు శ్రీరామ్ రామచందర్ ఆధ్వర్యంలో బుధ వారం మురళీధర్ రావు ను కలిశారు.ఈ సందర్భంగా రాంచందర్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయం లో వరంగల్ లో జర్నలిస్ట్ లకు డబల్ బెడ్ రూమ్ లు నిర్మించి సిద్ధంగా ఉన్నామని వాటికి అర్హులైన వారంద రికీ కేటాయించాలని సూచించారు. ఇందుకు స్పందిం చిన కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ, జర్నలిస్టు లందరూ గ్రూపులను విడిచిపెట్టి, ఒకే తాటిపైకి రావా లని సూచించారు. ఒకే వేదికపైకి వచ్చినంత మాత్రాన మీరు మీ సంఘాలను విడిచిపెటినట్టు కాదని, కేవలం ఇళ్ల కోసం మాత్రమే అర్హులందరూ ఒకే వేదిక పైకి చేరా లని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు కేటా యించడం సులభం అవుతుంది అన్నారు. తక్కువ వ్యవ ధిలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్‌ను సందర్భం చనున్నారని, ఇళ్ల కేటాయింపుకు మేము చర్యలు తీసు కుంటామన్నరు.మెరుగైన సమాజం కోసం వాస్తవాలను సమాజానికి వార్త రూపంలో అందించాలని సూచిం చారు. జర్నలిస్టులు స్థానికులకు ప్రయోజనం చేకూర్చ డానికి, వాస్తవాలను వ్రాసి వారికి సహాయం చేయాలని అప్పుడే ప్రజలు నమ్ముతారని పేర్కొంటూ తప్పుడు రాత లతో సమాజాన్ని పక్కదారి పట్టించవద్దని పరోక్షంగా చురకలంటించారు. కార్యక్రమంలో రాష్ట్ర సమన్వయ కర్త పిన్నా శివకుమార్ , టియూడబ్ల్యూజే రాష్ట్ర ఉపా ధ్యక్షుడు గాడిపల్లి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గా ప్రసాద్,సీనియర్ జర్నలిస్ట్ ఉల్లేంగుల మహేష్, జిల్లా నాయకులు రాజు,నరేష్ తో పాటు అధికసం ఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న నిందితుడి అరెస్టు



ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ : రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసివున్న ద్విచక్ర వాహనాలే లక్ష్యంగా చోరీలకు పాల్ప డుతున్న నిందితుడుని హసన్‌పర్తి పోలీసులు అరెస్టు చేసారు. నిందితుడి నుండి సుమారు 10లక్షల విలువ గల 18 ద్విచక్ర వాహనాలతో పాటు ఒక సెల్ ఫోన్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అరెస్టుకు సంబం ధించి కాజీపేట ఏసిపి తిరుమల్ వివ రాలను వెల్లడిస్తూ బుధవారం హసన్‌పర్తి పోలీసులు హసన్‌పర్తి మండల కేంద్రంలో వాహన తనిఖీలు నిర్వ హిస్తున్న సమయంలో ద్విచక్రవాహనంపై ప్రయాణి స్తున్న వ్యక్తి పోలీసుల నిర్వహిస్తున్న తనిఖీలను గమ నించి అక్కడి నుండి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుం డగా పోలీసులు సదరు వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకోవడంతో పాటు అతని వద్ద ద్విచక్ర వాహనానికి సంబంధించి ఎలాంటి ఆధారాలు లేకపోవడం పోలీ సులు నిందితుడుని విచారించగా. జనగామ జిల్లా, చిలుపూర్ మండలం, ఫతేపూర్ గ్రామం, ప్రస్తుతం హనుమకొండ, గోపాల్‌పుర్‌లో నివాసం వుంటున్న గుగులోత్ చందు లాల్ (24), గత కొద్ది రోజులుగా తనకు డ్రైవింగ్ లైసెన్స్ లేనందున స్నేహితుడి లాగిన్ ఐడీతో జోమాటో,స్విగ్గీ,ర్యాపిడో సంస్థల్లో పనిచేస్తు న్నాడు. వీటి ద్వారా వచ్చే అదాయం తన జల్సాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాల నుకున్నాడు. ఇందుకోసం రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని విక్ర యిస్తే వచ్చే డబ్బు జల్సాలు చేయాలనుకున్నాడు నింది తుడు. ఇందులో నిందితుడు తాను అనుకున్న ప్రకారం హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో 7,హసనపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో 3,కెయూసి పరిధిలో ఒక ద్విచక్ర వాహనాన్ని చోరీ చేయడంతో పాటు నిందితుడు రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఉప్పల్ పరిధిలో4, భువనగిరిలో2, హైదరాబాద్‌లో 1చొప్పున మొత్తం 18 ద్విచక్ర వాహనాలను చోరీ చేసాడు. నిందితుడు చోరీ చేసిన వాహనాలను అవకాశం చూసుకోని విక్రయిం చేందుకు తన భద్రపర్చుకున్నాడు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు నిందితుడి ఇంటి చోరీ అయిన ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లుగా ఏసిపి వెల్లడిరచారు.నిందితుడిని పట్టు కొని చోరీకి గురైన వాహనాలను తిరిగి స్వాధీనం చేసు కోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమ్, ఏసిపి తిరుమల్, హసన్‌పర్తి ఇన్స్‌స్పెక్టర్ చేరాలు, ఎస్.ఐలు దేవేందర్,రవి, సిద్దయ్యలు, ఏఏఓ సల్మాన్ పాషా, హెడ్ కానిస్టేబుల్ వివేకనంద, కానిస్టే బుళ్ళు క్రాంతికుమార్,తిరుపతయ్య, భరత్‌కుమార్, దేవేందర్,మహేందర్,రమేష్,పూర్ణచారీ, రాజ్‌కుమార్, సోమన్న, ధనుంజయ, నాగరాజు, నవీన్‌లను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అభినందించారు.

## రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలు



ప్రజాపక్షం/లింగాలఘణపురం: రైతు లకు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ప్రభుత్వం ఏర్పాటు చేసింది అని, జన గామ మార్కెట్ కమిటీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కొన్ని శివకు మార్ అన్నారు. తెలంగాణ మాజీ ఉపము ఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ శాసనసభ్యు లు కడియం శ్రీహరి ఆదేశాల మేరకు, బుధవారం, ప్రాథమిక సహకార సంఘం, లింగాల ఘ నపురం, కుందారం, కళ్లెం, గుమ్మడవెల్లి, ఏనే బావి, గ్రామాలలో, అధికారులతో కలిసి, ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పాటిస్థాపకంగా, ప్రవేశపెట్టి, ధాన్యం కొను గోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని, రైతులు పండించిన పంటకు, గిట్టుబాటు ధర కల్పిస్తూ, రైతులు దళారీల చేతిలో మోసపోకుండా, రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో, విక్ర యించాలని వారు రైతులను కోరారు. రైతులు ఈ అవ కాశాన్ని సద్వినీ చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో, వ్యవసాయ అధికారి, వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు, బూట్టి రెడ్డి, శ్రీలత రాజా రవీందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్, ఉపేందర్, శ్రీశైలం, పిఏసిఎస్ డైరెక్టర్, శ్రీనివాసరెడ్డి, వైస్ చైర్మన్ విజయభాస్కర్, జనగామ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిట్ల బాబు, సిత ఎరుకల శ్రీనివాస్, మల్లేశం, మాజీ సర్పంచ్ బొట్ల భాస్కర్, కాటం కుమార్, బిట్ల శీను, బోయిన సంపత్, చీటకోర్ సంపత్, సోషల్ మీడియా ఇంచార్జ్, దేవరాజ్, అంత గల్ల రామచందర్ పడిదే రాజశేఖర్, మాజీ ఎంపిటిసి, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

ప్రజాపక్షం/దేవరుప్పుల: మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామా నికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింత రవి, ఐలమ్మ దంపతుల కుమారుడు ఉపేందర్, అనూషల వివాహం భార్గవి గార్డె న్స్‌లో, మన్‌పహాడ్ గ్రామానికి చెందిన బస్వ శ్రీనివాస్, పద్మ దంప తుల కూతురు ప్రతిమ,అనిల్ వివాహం అక్షర గార్డెన్స్‌లో జరుగగా ఈ వివాహ వేడుకకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారివెంట జిల్లా నాయకులు పల్లా సుందర్‌రాంరెడ్డి, నాయకులు మల్లేశం, రవి, నరసింహులు, ప్రవీణ్, రాజు, మధు, యాదవరెడ్డి, సోమయ్య,తదితరులున్నారు.

## అభివృద్ధి సంక్షేమమే నా ధ్యేయం

ప్రజాపక్షం/పాలకుర్తి: పాలకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే మామి డాల యశస్వినిరెడ్డి స్పష్టం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావే శంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని అన్నారు. రూ.450 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ మూడున్నర సంవత్సరా లలో రిజర్వాయర్లు పూర్తి చేసి 44 వేల ఎకరాలకు సాగునీరు అందిం చడమే తన ఉద్దేశ్యమన్నారు. పాలకుర్తిలో మరోసారి ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండా అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రతి గ్రామంలో మా కాంగ్రెస్ జెండానే ఎగురుతుందని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, హమ్యా నాయక్, మండలాల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమార స్వామి, శ్రీరాములు, సురేష్ నాయక్, రవీందర్‌రెడ్డి, ఏఎంస్ చైర్ప ర్సన్ మంజుల భాస్కర్, అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాపక్షం/పాలకుర్తి: రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పా టుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. అన్నదాతలకు తగిన మద్దతు ధరను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకుంటున్నదానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ సహకారంతో వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి ఎల్ల ప్పుడు సిద్ధంగా ఉన్నామని ఈ కేంద్రం రైతుల సమగ్రాభివృద్ధికి తోడ్ప డుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ మంజుల భాస్కర్, సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి, ఎండీ సత్యనారాయణరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్య క్షుడు గిరగాని కుమారస్వామి, ఏఎంసీ డైరక్టర్లు సొసైటీ డైరక్టర్లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారం తీసుకోవాలి

ప్రజాపక్షం/తరిగొప్పుల: గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారి నాగపురి స్వరూప అన్నారు. మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో అంగన్వాడి సెంటర్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ, బాలింతలు, పిల్లలు, తల్లులకు పోషక విలువల గురించి వివ రించారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అంగన్వాడి టీచర్లు పోషణ పక్వాడా పోగ్రాం నిర్వహించడం జరి గింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పింగిలి ఉమ, అంజమ్మ, రజిత, రమ, రాధ, తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ అంతరాయం

ప్రజాపక్షం/కాళేశ్వరం: మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం సబ్ స్టేషన్ పరిధిలో మంగళవారం 33కెవి లైను మరమ్మత్తుల దృష్ట్యా ఉదయం 8 గంటల మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫ రాలో అంతరాయం జరుగనున్నట్లు ఏఈ శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యుత్ వినియోగదారులు సహకరించా లని ఆయన కోరారు.

## రోడ్డుకు అడ్డంగా విరిగిపడ్డ చెట్లను తొలగించిన సర్వ శరత్

**ప్రజాపక్షం/చిట్యాల:** మంగళవారం రాత్రి గాలి దుమారంతో కూడిన రాళ్ల వర్షానికి వరి పొలాలు,మిర్చి, మొక్కజొన్న,నష్టపోయిన పంటలను చిట్యాల మండలంలోని నవాబుపేట గ్రామానికి చెందిన సామాజిక సేవ వ్యవస్థాపక అధ్యక్షుడు సర్వ శరత్ కుమార్ బుధవారం చూసి రైతులను భుజం తట్టి మనో ధైర్యాన్ని ఇచ్చారు. అనంతరం మొగుళ్లపల్లి, చిట్యాల రెండు మండలాల మధ్య రహదారి పై చెట్లు విరిగి రోడ్డు పొడవు అక్కడక్కడ అడ్డంగా పడి ఉండడంతో ప్రయాణికులు పలు వాహనదారులు ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి వెంటనే సర్వ శరత్ కుమార్ దగ్గరుండి దేవునూరి నితీన్ బ్లేడ్ బండి సహాయంతో చెట్లను తొలగించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చేయడంతో ప్రయాణం యధావిధిగా కొనసాగింది. ప్రయాణికులు సర్వ శరత్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కారక్రమంలో దేవునూరి నితీన్,మేడిపల్లి అజయ్, అమనగంటి శ్రీకాంత్, బాలకృష్ణ, తిప్పని బబ్లూ, అమరేందర్ రెడ్డీ తదితరులు పాల్గొన్నారు.

## పుష్కర స్నానాలకు హాజరు కానున్న పలువురు పీఠాధిపతులు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో మే 15 నుండి 26 వరకు12 రోజుల పాటు జరుగనున్న సరస్వతి పుష్కరాల సందర్భంగా పలువురు పీఠాధిపతులు పాల్గొని పుష్కర స్నానం చేయనున్నారు. ఈ మేరకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వారికి ఆహ్వానం పలికి షెడ్యూల్ ఖరారు చేసింది. సరస్వతి పుష్కరాలు ప్రారంభమైన మొదటి రోజు మే15న శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి మాధవానంద సరస్వతి స్వామి పాల్గొని ఆయన నేతృత్వంలో సరస్వతి పుష్కరాలను ప్రారంభించనున్నారు. మూడవ రోజు మే 17న తుని తపోవనం పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతి,మే 18న పుష్పగిరి పీఠాధిపతి అభినవోద్దండ విద్యా శంకర భారతీ మహాస్వామి, మే 19న నాసిక్ త్రయంబకేశ్వర్ మహా మండలేశ్వర్ ఆచార్య సంవిధానంద సరస్వతి మహారాజ్, మే 23న హంపి విరూపాక్షి పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామి వార్లు పుష్కర స్నానాలు ఆచరించనున్నట్లు దేవాదాయ అధికారులు తెలిపారు.

## పూర్వ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచించాలి

**ప్రజాపక్షం/తొర్రూరు :** పూర్వ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుపై ప్రభుత్వం పునరాలోచించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బి.రమేశ్ అన్నారు. టీపీటీఎఫ్ తొర్రూరు మండల శాఖ కమిటీ సమావేశం మండల అధ్యక్షుడు కొండం జనార్ధన్ అధ్యక్షతన టీపీటీఎఫ్ భవన్‌లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధాన చట్టం ప్రకారం అంగన్‌వాడీ కేంద్రాలను ప్రాథమిక పాఠశాలలో విలీనం చేస్తూ ప్రతీ అంగన్‌వాడీ కేంద్రాన్ని పూర్వ ప్రాథమిక పాఠశాలగా మారుస్తానని హామీ ఇచ్చారని అన్నారు. ప్రస్తుతం జిల్లాకు 30 చొప్పున తెలంగాణ రాష్ట్రంలో 990అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మారుస్తామని చెప్పడం ప్రభుత్వ పాఠశాలలను పాతరవేయడానికేనని చెప్పారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెనుకకు తీసుకొని ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. పూర్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యా వాలంటీర్ల నియామకం సహేతుకం కాదని, వారి స్థానంలో రెగ్యులర్ ఉపాధ్యాయులను నియమించాలన్నారు. ఈ దేశంలో ప్రతీ బిడ్డకు న్యాయం జరగాలంటే కామన్ స్కూల్ విధానం ఒక్కటే అనుసరనీయమన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింత విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడానికి ఉపాధ్యాయులకు ప్రవేశాల టార్గెట్‌ను విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల ప్రవేశాల ఆధారంగా పాయింట్లు కెటాయించి సర్వీస్ రిజిస్ట్రర్‌లో నమోదు చేసి బదిలీలు, ప్రమోషన్లలో ఆ పాయింట్ల కెటాయింపుకు ప్రాధాన్యతనివ్వడంతో అనేక అక్రమాలు జరిగే అవకాశం ఉందన్నారు. ఈ విధానాన్ని మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండం జనార్ధన్, కొలుపుల శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్లు తండా ప్రభాకర్, సూరం ఉపేందర్‌రెడ్డి, బోగ సంపత్, సీనియర్ కార్యకర్తలు కుమారస్వామి, బ్రహ్మానందరెడ్డి, విజయలక్ష్మి , వీరస్వామి, కృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ మహాసభ విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/జయ శంకర్ భూపాలపల్లి ప్రతినిధి :** టిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల సందర్భంగా వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాశింపల్లి, జంగేడు, ఫకీర్ గడ్డ, వేషాలపల్లి లలో రజాతోత్సవ సన్నాహక సమావేశాలు బిఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆంధ్ర పాలకుల ఆధిపత్యం నుండి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నీళ్లు నిధులు నియామకాలు తెలంగాణ ప్రజల కోసం టిఆర్ఎస్ పార్టీని స్థాపించి తెలంగాణ సాధించి రెండు పర్యాయాలు జనరంజకంగా పరిపాలన అందించామని అన్నారు. ప్రజల అవసరాల దృష్ట్యా కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, కలెక్టర్, ఎస్పీ కార్యాలయాలు,మున్సిపాలిటీ బిల్డింగ్ నిర్మాణలు చేశారని గుర్తు చేశారు.రేవంత్ రెడ్డి మాయమాటలు నమ్మి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారమిచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజల సంక్షేమం పక్కన పెట్టి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన 16 నెలల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ టిఆర్ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, రమేష్, సంపత్ కుమార్ యాదవ్, సమ్మయ్య, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్, మాజీ మున్సిపల్ చైర్మన్ సెగ్గం వెంకట్ రాణి సిద్దు, మాజీ వార్డు కౌన్సిలర్లు మాజీ వార్డు అధ్యక్షులు టిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమంగా మూగ జీవాలను తరలిస్తున్న వాహనాలు పట్టివేత

**ప్రజాపక్షం/తాడ్వాయి/మంగపేట:** ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం తెల్లవారుజామున అక్రమంగా మూగ జీవాలు పశువులు 69 (ఆవులు) 5 బోలారో గూడ్స్ వాహనాలతో సహా 10 మందిని పట్టివేత ఎస్ఎస్ తాడ్వాయి ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి మీడియా కు ఇచ్చిన వివరాలు ఇలా ఉన్నాయి. ములుగు జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు ఏ ఎస్పీ ఏటూరునాగారం శివమ్ ఉపాధ్యాయ సూచనల మేరకు నమ్మదగిన పక్కా సమాచారం మేరకు తాడ్వాయి పోలీస్ శాఖ వారు తెల్లవారు జమున వాహనాలను తనిఖీ చేయుచుండగా జాతీయ రహదారి 163 ఏటూరునాగారం నుండి వరంగల్ వైపుకు వస్తున్నా 5 బోలారో వాహనాలను అనుమానం వచ్చి తనిఖీ చేయగా వాటిలో ఎలాంటి అనుమతి లేకుండా అక్రమ మూగ జీవాలు పశువుల గోవులను ఒకదానికి ఒక్కటి కట్టి పడవీసి వాటికీ ఆహారంగా గడ్డి గాని దాన గాని దాహం తిరడానికి నీళ్లు గాని ఏమి వాటికీ అందించకుండా వాటి చిత్రహింస గురి చేస్తూ అక్రమంగా తరలిస్తున్న 5 బోలారో వాహనాలు ఐదుగురు డ్రైవర్లు ఐదుగురు వ్యాపారాలు



అల్లి విజేందర్, గుగులోత్ చంద్రు భూక్యా, ఆరు అంగోత్ విజేందర్, ముతేబోయిన అశోక్, బానోత్ రజిత, దారంసొత్ శ్రీను, గుగులోత్ గొట్యా సాయిలు, క్రాంతి కలకోటి రమేష్ , వీరంతా నర్సంపేట, ఖానాపూర్ మండలాల గ్రామాలకు చెందిన వ్యక్తులుగా ఒప్పుకున్నారు. 69 మూగ జీవాలను గోశాలలకు తరలించి 10 మంది పైన కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించాము ఎవ్వరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడి అక్రమంగా మూగజీవాలను గోవులను వ్యాపారం కోసం తరలిస్తే సహించేది లేదని, వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# తాగునీటి సరఫరాకు ప్రత్యేక అధికారుల యాక్షన్‌ప్లాన్

**ప్రజాపక్షం/మహబూబాబాద్ప్రతినిధి:** వేసవిలో గ్రామీణ త్రాగునీటి సరఫరాకు అంతరాయం రానీయకుండా జిల్లాతోని అన్ని మండలాల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో ముందస్తు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకునే లక్ష్యంతో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని మండలాల వారీగా పంచాయతీ కార్యదర్శులు,పంచాయతీ విస్తరణ అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, గ్రామీణ మంచినీటి సరఫరా, విద్యుతథ్ సంబంధిత అధికారులతో ప్రత్యేక అధికారులు సమావేశాలు నిర్వహించి యాక్షన్‌ప్లాన్ సిద్ధం చేశారు. రాజీవ్ యువ వికాసం పథకం అమలు, వేసవి త్రాగునీరు సరఫర యాక్షన్ ప్లాన్‌పై ప్రత్యేక అధికారులతో మండల కార్యాలయాల్లో ప్రత్యేక అధికారులు సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్లు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అమలు దరఖాస్తుల పరిశీలన



తదితర అంశాల్లో తీసుకోవాల్సిన చర్యలు ప్రభుత్వ సూచనలు ప్రకారం వ్యవహరించాలని వారు తెలిపారు. జిల్లాలోని మున్సిపల్ పరిధి 1320హ్యాబిటేషన్స్‌లో త్రాగునీరు ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రత్యేక అధికారులు జి.మరియన్న, నరసింహమూర్తి, డాక్టర్ కిరణ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, సురేష్, శ్రీనివాస్, వీరన్న తదితర జిల్లా ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించారు.

## బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు తరలిరావాలి

**ప్రజాపక్షం/ఖానాపూర్:** నర్సంపేట మాజీ ఎంఎల్ఏ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఖానాపురం మండల కేంద్రంలో రజతోత్సవ సన్నాహక సమావేశాన్ని నిర్వహించి, స్థానిక పార్టీ నాయకులతో కలిసి



బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నరసయ్య, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్‌లు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అందించి సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఇచ్చిన హామీలను అమలు చేయలేక మోసం చేస్తుందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీని కూల్చడానికి ఆ పార్టీ ఎంఎల్ఏలే కుతంత్రాలు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడం కోసం ప్రజలకు గులాబి సైనికులుగా మనం అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. ఖానాపురం మండల కేంద్రంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి మండల కేంద్రంలో గులాబి జెండా ఎగురవేయాలని అన్నారు. మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో పార్టీ నిర్వహించే రజతోత్సవ సభ కోసం స్థానిక మాజీ ఎంపిటిసి బోడ పూలు నాయక్ రూ.2వేలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు అజహర్ సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, పార్టీ నాయకులు వేజల్ల కిషన్‌రావు, తరాల శ్రీనివాస్, మర్రి రామస్వామి,గంగాపురం రాజు, యాకయ్య, వల్లెపు శ్రీనివాస్, చెన్నూరు సత్యం, మహమ్మద్ గులాం మహమ్మద్, గొల్లపూడి శివ ప్రసాద్, నజీర్, మర్రి రామస్వామి, దుర్సోజు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/తొర్రూరు:** మండలంలోని చెర్లపాలెం, గోపాలగిరి గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరాజేందర్‌రెడ్డిలు పరామర్శించారు. బుధవారం చెర్లపాలెం గ్రామానికి చెందిన చెవుల నర్సయ్య, మండలంలోని గోపాలగిరి గ్రామానికి చెందిన యనమల సమీరా ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇన్‌చార్జ్ ఝాన్సీరాజేందర్‌రెడ్డిలు వారి ఇంటికి వెళ్లి మృతి చెందిన నర్సయ్య, యనమల సమీరా చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోశ్, నాయకులు, మండల పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మకు హాజరైన కుంజా సూర్య

**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం చెరుపల్లి (కొత్తపేట) గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజి సర్పంచ్ జనగం రామ చందర్ రావు,తల్లి అనసూర్యమ్మ ఇటీవలే మృతి చెందాగా వారి దశదిన కర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి వివాలి అర్పించారు. వారి కుటుంబానికి ప్రాఘడ సానుబూతి తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు సీతక్క తనయుడు కుంజా సూర్య వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, యాణయ్య, సురెంద్ర బాబు, జగన్ మోహన్ రెడ్డి,వెంకటేశ్వర్లు, శేషగిరి రావు, భగవాన్ రెడ్డి, ఆదినారయణ, నరేందర్, యాదగిరి, రాజరత్నం, బోడ జయరాజ్ పాల్గొన్నారు.